అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY


విశ్వసేన వాయిస్, దిన పత్రిక
లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల , నియోజకవర్గాల మరియు మండల వారిగా రిపోర్టర్లు కావలెను ఫోన్ నెంబర్: 9440701703


హైదరాబాద్ సంచిక: 02 సంపుటి: 223 తేదీ: సోమవారం 28 - 09 - 2026 ఎడిటర్: ఎం రవీందర్ పేజీలు: 03 వెల: 04




## ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక గుర్తింపు

- ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్‌కు స్వర్ణ పురస్కారం
- సమాచార, పౌర సంబంధాల శాఖకు రజత పురస్కారం
- డిజిటల్ పరిపాలనకు లభించిన జాతీయ గుర్తింపు
- అధికారులను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్ 28, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్‌కు అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిజిటల్, సామాజిక మాధ్యమ ప్రచారం మరియు అవగాహన కార్యక్రమానికి జాతీయ స్థాయిలో స్వర్ణ పురస్కారం లభించింది. దేశవ్యాప్తంగా అత్యంత




## 8 వేల ఎకరాల భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలి: కేటీఆర్

- హామీల అమలుకు స్పష్టమైన తేదీలు ప్రకటించాలని విజ్ఞప్తి
- సిరిసిల్ల అభివృద్ధిపై ప్రభుత్వం వివరాలు వెల్లడించాలని డిమాండ్

**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్ 28, సిరిసిల్ల:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పలు అంశాలపై స్పందించారు. ముఖ్యమంత్రి హోదాలో జిల్లాకు



అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



## ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక గుర్తింపు

మొదటి పేజీ తరువాత

పరిమిత సంఖ్యలో ప్రదానం చేసిన స్వర్ణ పురస్కారాల్లో ఒకటి ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్‌కు దక్కడం రాష్ట్రానికి గర్వకారణమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అదేవిధంగా సమాచార, పౌర సంబంధాల శాఖ రూపొందించిన మీడియా అక్రిడిటేషన్, నిర్వహణ వ్యవస్థకు రజత పురస్కారం లభించింది. దేశవ్యాప్తంగా ప్రదానం చేసిన 30 రజత పురస్కారాల్లో ఒకటి ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌర సంబంధాల శాఖకు దక్కడం హర్షణీయమని ముఖ్యమంత్రి అన్నారు. డిజిటల్ ఆవిష్కరణలు, సాంకేతికత ఆధారిత పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ వేగంగా ముందుకు సాగుతోందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. ఈ కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం సంతోషకరమన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని అత్యాధునిక సాంకేతిక రంగాల్లో ముందంజలో నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అధికారులు తెలిపారు. డిజిటల్ రంగంలో కొత్త అవకాశాలను సృష్టిస్తూ పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సమాచార, పౌర సంబంధాల శాఖ రూపొందించిన మీడియా అక్రిడిటేషన్ నిర్వహణ వ్యవస్థ ద్వారా సేవల అందజేత మరింత పారదర్శకంగా, సులభతరంగా మారిందని అధికారులు తెలిపారు. సాంకేతికతను వినియోగించి ప్రభుత్వ సేవలను వేగవంతం చేసే దిశగా చేపట్టిన చర్యలకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచిందన్నారు. ఈ పురస్కారాలు రాష్ట్రంలోని డిజిటల్ పరిపాలన సామర్థ్యాన్ని జాతీయ స్థాయిలో చాటిచెప్పాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ విజయాన్ని సాధించిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ అధికారులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.






## 8 వేల ఎకరాల భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలి: కేటీఆర్

మొదటి పేజీ తరువాత

వస్తున్న సందర్భంగా రాజకీయ విమర్శలకు బదులుగా ప్రజల సమస్యలపై సమాధానాలు చెప్పాలని కోరారు. సిరిసిల్ల అభివృద్ధి, భూముల వివాదాలు, నేత కార్మికుల సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, అందులో 2,400 ఎకరాలు తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని కేటీఆర్ కోరారు. ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబరు, ఎవరి పేరుపై ఎంత భూమి ఉందో ప్రజలకు తెలియజేస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణల్లో నిజం ఉంటే ఆధారాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని, లేకపోతే సిరిసిల్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ అన్నారు. భూ రికార్డుల ప్రక్షాళన సమయంలో రైతుల అభ్యర్థనల మేరకు మాత్రమే రికార్డులు సవరించామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో జిల్లాలో జరిగిన భూ పంపిణీ వివరాలను కూడా వెల్లడించారు. సిరిసిల్ల నేత కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకం, పాఠశాల దుస్తులు, కేసీఆర్ కిట్, పండుగ కానుకలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్ల ద్వారా ఉపాధి కల్పించిందని కేటీఆర్ తెలిపారు. దీంతో మరమగ్గాల పరిశ్రమ బలోపేతమై వేలాది కుటుంబాలకు ఉపాధి లభించిందని పేర్కొన్నారు. వస్త్రోత్పత్తి రంగంలో సిరిసిల్ల ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి నేత కార్మికుల ఉపాధిపై ప్రభావం చూపిందని కేటీఆర్ ఆరోపించారు. పెండింగ్ బకాయిల చెల్లింపులు, నూలు రాయితీ, వస్త్ర పరిశ్రమకు అవసరమైన ముడి సరుకు సరఫరాపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. నేత కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నేతన్నలు, రైతులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని కేటీఆర్ కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కాలపట్టిక ప్రకటించాలని, సిరిసిల్ల అభివృద్ధిపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ముందుంచిన వాగ్దానాల అమలుపై ప్రభుత్వం జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ

## - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్ 28, ఖమ్మం:** పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ తీసుకురావడంతో పాటు స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలు పెరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌లతో కలిసి డిప్యూటీ సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. చింతకాని మండల కేంద్రంలోని చెరువు వద్ద రూ.7 కోట్ల 90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పర్యాటక వసతుల కల్పన పనులకు, పందిళ్లపల్లి నుండి అనంతసాగర్ మీదుగా చింతకాని జడ్పీ రోడ్డు వరకు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, జగన్నాథపురంలో ఖమ్మం - బోనకల్ ఆర్అండ్‌బీ రోడ్డు నుండి న్యూ మార్కెట్ మీదుగా మత్కేపల్లి - పందిళ్లపల్లి వరకు రూ. 4 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పంచాయతీరాజ్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, చింతకాని పరిధిలోని నరసింహాపురం ఎస్సీ కాలనీలో రూ.18 లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, నాగులవంచ గ్రామంలో నాగులవంచ నుండి రైల్వే కాలనీ ఆర్ అండ్ బీ రోడ్డు అండర్‌పాస్ వరకు రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో మౌళిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా గత 34 నెలలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామనితెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యతతో పూర్తయ్యేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ.60 పైగా విలువైన సన్న బియ్యాన్ని రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ. 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడతలో మరో రెండున్నర లక్షల ఇండ్ల మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీ లేని రుణాలను ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మహిళలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి బస్సులు, సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల నిజమైన వైద్యుడు తుమ్మల



**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్ 28, ఖమ్మం:** ఖమ్మం నియోజకవర్గం లో ఎంతో మంది పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న నిజమైన ప్రజా వైద్యుడు తుమ్మల నాగేశ్వర రావు అని, ఏ వైద్య సహాయం కావాలన్న మేమున్నామంటూ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ పేదలకు ఆపన్న హస్తం అందిస్తున్నారని డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బాణాల లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక 46 డివిజన్ లో సి ఎం ఆర్ ఎఫ్ లబ్దిదారులు. కేసోజు జితేంద్ర కు 60,000/-, మార్రాపుడి సుజాత కు 19,000/- రూపాయల చెక్కులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ, ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రం బాలగంగాధర్ తిలక్ కలిసి లబ్ది దారుల ఇంటి వద్దకు వెళ్ళి అందించడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పేదల ఆరోగ్య పరిరక్షణ కు గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, మా 46 వ డివిజన్ లో ఇప్పటికే అనేక మంది పేద ప్రజలకు ఎల్ ఓ సి, సి ఎం ఆర్ ఎఫ్ ల ద్వారా లక్షల రూపాయల వైద్య సహాయం అందించడం జరిగిందని, యువ నాయకుడు తుమ్మల యుగంధర్ నిత్యం అందుబాటు లో ఉంటూ పేద ప్రజల ఆరోగ్య పరిస్థితుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, తద్వారా వైద్య సహాయం, ఆర్థిక చేయూత త్వరిత గతిన జరుగుతున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా తండ్రి, తనయుల సహకారం తో డివిజన్ లో ఆరోగ్య భద్రతకు పెద్ద పీట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాళం సతీష్, అర్బన్ డి సి సి కార్యదర్శి పత్తికొండ శ్రీనివాసరావు, జానిమియా 46 వ డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జ కాంగ్రెస్ నాయకులు తొగరు భాస్కర్, తుపాకుల మధు, వట్టి కూటి వీర ప్రసాద్, దయ్యాల నాగేశ్వరరావు, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, గోనెల రవిశంకర్, కాటం యాదయ్య, ఎమ్మె రామకృష్ణ, గోనెల లక్ష్మణ్, చల్లా రమేష్, వెలిశాల వెంకటేశ్వర్లు (చెంచు), కేసోజు వీరాచారి, ఎరకనబోయిన వెంకటేశ్వర్లు బైరోజు సంతోష్, కర్రె వినోద్, తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంక్షేమ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

## - జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్



**విశ్వసేన వాయిస్, సెప్టెంబర్ 28, ఖమ్మం:** జిల్లా మున్నూరు కాపు జేఏసీ సమావేశం శ్రీ హర్ష హోటల్ గాంధీచౌక్ నందు సుమారుగా 200 మంది ముఖ్య నేతలతో జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటీవల నియమించబడిన జేఏసీ మున్నూరు కాపు నగర కమిటీని జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ చేతుల మీదుగా సత్కరించి, నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బచ్చుమధు, జేపీసీ కన్వీనర్ మదూరి సైదారావు, ఖమ్మం జిల్లా జేపీసీ అధ్యక్షులు యర్రా అప్పారావు, ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజా, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మాటేటి రవి, నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్, కార్యదర్శి బండి నవీన్, నగర యువజన విభాగం అధ్యక్షులు గోలెపు గణేష్, కార్యదర్శి వేల్పుల రామకృష్ణ తదితర మున్నూరు కాపు నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు. జిల్లాల మున్నూరు కాపు కుటుంబాల సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేసిన కుల సంఘ నాయకులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.